# కేంద్ర మంత్రిమండలి

[74, 75, 77, 78 అధికరణలు]

» దేశ పరిపాలనా నిర్వహణలో ప్రధానమంత్రి అధ్యక్షతన కేంద్ర మంత్రిమండలి వాస్తవ కార్య నిర్వహణాధికారాలను నిర్వహిస్తుంది.

» 'పార్లమెంటరీ తరహా' విధానాన్ని మనదేశం అనుసరించుట వలన ప్రధానమంత్రి అధ్యక్షతన ఉండే కేబినెట్ దేశ పరిపాలనలో కీలకమైనదిగాను, వాస్తవమైనదిగాను పనిచేస్తుంది.

» 53వ అధికరణ – దేశ పరిపాలన రాష్ట్రపతి స్వయంగాగానీ లేక ఇతర అధికారుల సహాకారంతోగానీ నిర్వహించవచ్చు.

» 74(1) అధికరణ – దేశ పరిపాలనా నిర్వహణలో రాష్ట్రపతికి సలహాలు, సహాయాన్నివ్వుటకు ప్రధానమంత్రి నేతృత్వంలో కేంద్రమంత్రిమండలి పనిచేస్తుంది.

* 1976 లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ సవరణ ద్వారా కేంద్రమంత్రిమండలి ఇచ్చిన సలహాలను రాష్ట్రపతి తప్పనిసరిగా పాటించాలనే అంశాన్ని ~~[illegible]~~ భారత రాజ్యాంగంలో చేర్చినది.

* 1978 లో జనతా ప్రభుత్వం 44వ సవరణ ద్వారా 42వ సవరణలో మార్పు చేస్తూ, కేంద్రమంత్రిమండలి సలహాను రాష్ట్రపతి తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం లేదనీ పునః పరిశీలనకు వెనక్కి పంపవచ్చుననీ; ఒకవేళ మంత్రిమండలి తీర్మానాన్ని రెండవసారి పంపితే రాష్ట్రపతి తప్పనిసరిగా ఆమోదించాలనే అంశాన్ని చేర్చారు.

» 74(2) అధికరణ – కేంద్ర మంత్రిమండలి పరిపాలనా విషయాలలో రాష్ట్రపతికిచ్చే సలహాలను న్యాయస్థానంలో ప్రశ్నించరాదు.

* మంత్రిమండలి సలహాలు స.హ. చట్టం పరిధిలోకి రావు.

» 75(1) అధికరణ – ప్రధానమంత్రినీ, వారి సలహామేరకు ఇతరమంత్రుల్ని రాష్ట్రపతి నియమిస్తారు.

* లోకసభలో ఏ పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించని సందర్భాలలో రాష్ట్రపతి తన విచక్షణతో ప్రధానమంత్రిని నియమిస్తారు.

» 75(2) అధికరణ – కేంద్ర మంత్రి మండలి రాష్ట్రపతి విశ్వాసమున్నంతవరకే పదవిలో కొనసాగుతారు.

* మంత్రి మండలిని రాష్ట్రపతి తొలగించవచ్చును.

* కేంద్రమంత్రులు వ్యక్తిగతంగా రాష్ట్రపతికి బాధ్యత వహించాలి.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

vyoma.net

» 75(3) అధికరణ — కేంద్ర మంత్రి మండలి లోక్‌సభకు సమిష్టి బాధ్యత వహిస్తుంది.

* లోకసభలో విశ్వాసం (మెజార్టీ) కాపాడుకున్నంత వరకే కేంద్ర మంత్రి మండలి అధికారంలో ఉంటుంది. (8)

» 75(4) అధికరణ — కేంద్ర మంత్రిమండలి రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తుంది.

» 75(5) అధికరణ — కేంద్ర మంత్రులుగా పనిచేసేవారు పార్లమెంటు సభ్యులై ఉండాలి. MPలు కానివారిని మంత్రులుగా నియమించినచో 6 నెలల్లోగా పార్లమెంటుకు ఎన్నికైనా కావాలి లేదా నియమించబడాలి.

* కష్మూర్ Vs తమిళనాడు ప్రభుత్వం వ్యాజ్యంలో S.C పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై అవుటకు అర్హతలేనివారిని కేంద్రంలోను, MLAలు పోటీచేయుటకు అర్హత లేనివారిని రాష్ట్రాల్లోనూ మంత్రులుగా నియమించరాదని తీర్పునిచ్చింది.

» 75(6) అధికరణ — కేంద్ర మంత్రి మండలి జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది.

» 77(1) అధికరణ — భారత పరిపాలన మొత్తం రాష్ట్రపతి ద్వారానే నిర్వహించాలి.

» 77(2) అధికరణ — రాష్ట్రపతి ద్వారా పరిపాలన నిర్వహించే అంశాన్ని ఏ న్యాయస్థానం ముందూ ప్రశ్నించరాదు.

* ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించే సందర్భంలోను లేక S.C ప్రధాన న్యాయమూర్తి తాత్కాలిక రాష్ట్రపతి పదవీబాధ్యతలు నిర్వహించే సందర్భంలోనూ వారి యొక్క హోదాను ప్రశ్నించరాదు.

* వివిధ శాఖల్ని నిర్వహించే మంత్రులు తమతమ విభాగాల్లో జీవోలను విడుదల చేయునపుడు కూడా రాష్ట్రపతి పేరుమీదనే విడుదల చేయాలి.

» 77(3) అధికరణ — కేంద్ర మంత్రిమండలి సభ్యులకు రాష్ట్రపతి ప్రధాని సలహాను అనుసరించి శాఖలను కేటాయిస్తారు.

» 78(1) అధికరణ — కేంద్ర మంత్రి మండలి నిర్ణయాలను ప్రధానమంత్రి రాష్ట్రపతికి తెలియజేస్తారు.

» 78(2) అధికరణ — రాష్ట్రపతి కేంద్ర మంత్రి మండలి నిర్ణయాలను స్వయంగా తెలుసుకొనకోరవచ్చును.

* బోఫోర్స్ ఆయుధాల కొనుగోలు విషయమై రాష్ట్రపతి జైల్‌సింగ్ 1986 లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వాన్ని వివరణ కోరగా ప్రభుత్వం సమాచారాన్ని వ్యతిరేకించడంతో రాజ్యాంగ పరమైన వివాదం తలెత్తినది.

» 78(3) అధికరణ — మంత్రివర్గ సభ్యుల ప్రకటనలు వారి వ్యక్తిగతమైనవా? లేక సమిష్టి నిర్ణయమా? అనే అంశంపై రాష్ట్రపతి వివరణ కోరవచ్చును.

vyoma.net